

# 15 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్, మార్చి 7 ప్రభాతవార్త: వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటిపూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు 12.30 గంటలకు మధ్యాహ్నం భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంటల నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతాయని వెల్లడించింది.

హైదరాబాద్ వార్త



ఆటోను ఢీకొట్టిన కారు

## ఆటో డ్రైవర్ మృతి



ప్రమాదంలో మృతిచెందిన ఆటోడ్రైవర్ మోయినొద్దీన్ (ఫైల్‌ఫోటో)

గచ్చిబౌలి, మార్చి 7 ప్రభాతవార్త : అతివేగంగా దూసుకువచ్చిన ఓ కారు ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగిఉన్న ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలతో మృతి చెందాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన ప్రకారం... పటాన్‌చెరు ఆర్‌సిపురంలో కుటుంబంతో నివాసం ఉంటున్న మహ్మద్ మోయినొద్దీన్(52) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం 4.30 ప్రాంతంలో ఇంట్లో నుంచి ఆటో తీసుకొని బయటకు వచ్చిన మోయినొద్దీన్ ఆటోను కిరాయికి తిప్పసాగాడు. ఈ క్రమంలో గచ్చిబౌలికి ప్యాసింజర్లను తీసుకొని వెళ్లిన మోయినొద్దీన్ ఉదయం హెచ్‌సియు రహదారి మీదుగా లింగంపల్లి వైపు వస్తున్నాడు. హెచ్‌సియు డిపో వద్ద సిగ్నల్ పడడంతో గ్రీన్ సిగ్నల్ కోసం ఆటోను నిలిపి ఉంచాడు. అదే సమయంలో మజీద్‌బండ నుంచి లింగంపల్లి వైపు వస్తున్న ఓ కారు మితిమీరిన వేగంతో దూసుకువచ్చి మోయినొద్దీన్ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో నుంచి కిందపడిన మోయినొద్దీన్ రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌కు తల ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో తోటి ఆటో డ్రైవర్లు మోయినొద్దీన్‌ను కొండాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించడంతో పాటు అతని కుమారుడు ఐటి ఉద్యోగి మహ్మద్ అమ్జద్ పాషాకు సమాచారం అందించడంతో కుమారుడు ఆసుపత్రికి వచ్చాడు. కాగా చికిత్స పొందుతూ మోయినొద్దీన్ కొద్దిసేపటికే మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**స్కూళ్లలో వారానికి ఒక్కరోజైన మార్షల్ ఆర్ట్స్ నేర్పించాలి**

సినీనటుడు సుమన్ తల్వార్ .. సిటీ 2లో

# దుర్వాసన.. దుర్గంధం

ఆస్పత్రి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

## దుర్వాసనతో కంపుకొడుతున్న గాంధీ ఆస్పత్రి ప్రాంగణం



**గాంధీ ఆస్పత్రిలో కరువైన ఖరీదైన మందులు**

**సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి నిత్యం వేలాదిమంది రోగులు వస్తుంటారు. అంతేకాకుండా ఆస్పత్రిలో దాదాపు రెండువేల మంది రోగులు అడ్మిటై చికిత్సలు పొందుతుంటారు. సాధారణ చిన్నచిన్న రోగాలకు అస్పత్రిలో మందులు అందజేస్తున్నా కొన్ని మందులు మాత్రం ప్రైవేట్‌గా కొనుగోలు చేయాల్సివస్తోందని రోగులు చెబుతున్నారు. కొన్ని వైద్య పరీక్షలు కూడా ఆస్పత్రిలో కాకుండా ప్రైవేట్‌గానే చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్నిసార్లు టెక్నిషియన్‌లు లేరని, నీ నెంబర్ రావడానికి టైంముందని.. ఇలా పలు కారణాల కారణంగా ప్రైవేట్‌గా చేయించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారు, ఔట్ పెషెంట్‌లు కూడా ఖరీదైన మందులు కూడా ఆస్పత్రి వెలుపలే ఖరీదు చేయాల్సివస్తోంది. ఆరోగ్యశాఖ మంత్రి కల్పించుకుంటే తప్ప ఇక్కడి పరిస్థితులు చక్కబడే అవకాశం కనిపించడం లేదని వైద్యులు చెబుతున్నారు.**

సికింద్రాబాద్, మార్చి 7 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిని సమస్యలు చుట్టుముడుతున్నా పరిష్కారం మాత్రం చూపలేకపోతున్నారు. ఒకవైపు గాంధీఆస్పత్రి అధికారులు ఎన్నిప్రయత్నాలు జరిపినా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా ఆరోగ్యశాఖ మంత్రులుగా ఉన్న వారు పలు పర్యాయాలు ఆస్పత్రి సమస్యలను వైద్యులను కనుక్కొడానికి గాంధీ ఆస్పత్రికి వచ్చి వివరాలు సేకరించేవారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తయినా ఆరోగ్యశాఖ మంత్రి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా గాంధీఆస్పత్రిని సందర్శించలేదు. గాంధీఆస్పత్రిలో అనేక సమస్యలు ఉండగా వాటిని పరిష్కరించేందుకు వైద్యులు ప్రయత్నిస్తున్నప్పటికి అవి సాధ్యపడడం లేదని వైద్యులు చెబుతున్నారు. గాంధీఆప్పత్రికి అవసరమైన మౌళిక సదుపాయాలు, మందులు, ఇతర అవసరాలను తీర్చడంలో అప్పటి ప్రభుత్వం కృషి చేసినప్పటికి ఇప్పటి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన కనిపించకపోవడంతో వైద్య బృందం ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. ఆస్పత్రి అంటేనే ఆరోగ్యం కంటే ముందు పరిశుభ్రత ముందుగా చూడాలంటారు. గాంధీఆస్పత్రిలో మాత్రం ఎంతమంచి వైద్యం అందజేస్తున్నా పరిశుభ్రత విషయంలో మాత్రం దుర్ఘందంగా మారుతోంది. ఇందుకు ఇక్కడ గల డ్రైనేజి వ్యవస్థే కారణం. ఇక్కడ గల డ్రైనేజీ వ్యవస్థను మరమ్మతులు జరుపడం కోసం 2022లో నవంబర్‌లో అప్పటి ప్రభుత్వం రూ. 14.56కోట్లు మంజూరు చేసింది. కాని సమస్యల మాత్రం ఇప్పటి వరకు పరిష్కారం కాలేదు. పై పనులు చేపట్టెందుకు అధికారులు దాదాపు ఆరుసార్లు టెంబర్‌లు ఆహ్వానించింది. ఈ పనులు చేపట్టెందుకు కనీసం ఒక్క కాంట్రాక్ట్ సంస్థ కూడా ముందుకు రాలేదు. పలు చోట్ల డ్రైనైజీ పైప్‌లైన్‌లు లీకవుతూ దుర్వాసన వ్యపిస్తున్నా ఏమీ చేయలేకపోతున్నారు. ఇటీవల ఓ దుర్ఘటన జరుగడంతో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గాంధీఆస్పత్రిక వచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని పూర్తి గా పరిశీలించారు. అపరిశుభ్రతపై ఆరా తీశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు నిధులు, కాంట్రాక్టర్‌లు ఎవరూ ముందుకు రాకపోవడం లాంటివి ఆయనకు వివరించారు. మంత్రి వెంటనే టీఎస్ఎంఎస్ఐడీసీ అధికారులతో సమావేశమై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయమై అధికారులు చర్చించినప్పటికి పనులు మాత్రం మందుకు సాగడం లేదు.



మురికి కూపంగా మారిన ఆస్పత్రి డ్రైనేజీ పైప్‌లైన్

# నేడు పాతబస్తీ మెట్రోకు శంకుస్థాపన

**ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు నిర్మాణం ● రూ.2వేల కోట్ల వ్యయంతో 5.5కి.మీ వరకు**



జేబీఎస్-ఎంజీబీఎస్ వరకు పూర్తయిన మెట్రో మార్గం చిత్రం

**“ పాతబస్తీలో రోడ్డు విస్తరణ, నిర్మాణాల కూల్చివేతలకు ఆటంకం వంటి కారణాల వల్ల పనుల్లో జాప్యం చోటుచేసుకుంది. గత ప్రభుత్వ హయాంలోనే అడ్డకుంలన్నీ తొలగిపోయి డీపీఆర్ సహా అన్ని పనులు పూర్తయినప్పటికీ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ కూడా నిర్లక్ష్యం చేసింది. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీ మెట్రోపై దృష్టి సారించి, బడ్జెట్‌లోనూ నిధులు కేటాయించింది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో మూడు కారిడార్లలో కలిసి 69 కిలోమీటర్ల మేర అందుబాటులో ఉన్నది. మియాపూర్-ఎల్బీనగర్, జేబీఎస్-ఎంజీబీఎస్, నాగోల్-రాయదుర్గం వరకు మెట్రో మార్గం ఉన్నది.**

హైదరాబాద్, మార్చి 7 ప్రభాతవార్త: ఎంజీబీ ఎస్–ఫలక్‌నుమా మధ్య మెట్రో మార్గానికి శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్–ఫలక్‌నుమా మధ్య 5.5కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం జరగనుంది. దారుల్‌షిఫా నుంచి ఆలియాబాద్ మీదుగా సాగే ఈ మార్గంలో సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్‌నుమా వద్ద నాలుగు మెట్రో స్టేషన్లు ఉంటాయి. పాతబస్తీ కారిడార్‌లో రోడ్ల విస్తరణ మొత్తం 1,100 ఆస్తులు ప్రభావితమవుతాయని ఎన్వీఎస్‌రెడ్డి పేర్కొన్నారు. మాస్టర్‌ప్లాన్ ప్రమాకారం ఈ మార్గంలోని ప్రతి మెట్రో స్టేషన్ వద్ద 120 అడుగులు, మిగిలిన ప్రాంతాల్లో 100 అడుగుల విస్తీర్ణంతో రోడ్లు ఉండేలా డిజైన్ చేసినట్లు చెప్పారు. మెట్రో రైల్ రెండో దశలో నాగోల్–శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలో చంద్రాయణగుట్ట వద్ద అనుసంధానిస్తామని వివరిం చారు. చాంద్రాయణగుట్ట వద్ద మేజర్ ఇంటర్‌చేంజ్ స్టేషన్‌ను నిర్మించాల్సి ఉంటుందని తెలిపారు.

5.5కీ.మీ మార్గంలో చేపట్టనున్న ఈ మార్గానికి సుమారు రూ.2వేల కోట్ల వరకు ఖర్చుకానున్నట్లు అంచనా. జూబ్లీబస్‌స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు పాతబస్తీ మెట్రో నిర్మాణానికి 2012లోనే ప్రణాళికలను సిద్ధం చేసినప్పటికీ వివిధ కారణాల వల్ల ఎంజీబీఎస్ వరకే నిలిపివేశారు.

## రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల బాలిక మృతి

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలు**

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త : వాటర్ ట్యాంకర్ కారును ఢీ కొట్టిన సంఘటనలో పాతబస్తీకి చెందిన మూడేళ్ల చిన్నారితో పాటు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్ర గాయాల పాలైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. పాతబస్తీ నవాబ్ సాహెబ్‌కుంటకు చెందిన మహ్మద్ సలీం కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రాత్రి హిమాయత్‌సాగర్ ప్రాంతానికి కారులో వెళ్లారు. రాత్రి 11.45 గంటల సమయంలో హిమాయత్ సాగర్ నుంచి మహ్మద్ మిగతా సిటీ 3వ పేజీలో




# నగదు లావాదేవీలపై నిఘా

**అనుమానాస్పదమైన లావాదేవీల వివరాలు అందజేయాలి**

**బ్యాంకర్ల సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్**

హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త: అనుమానాస్పదమైన బ్యాంక్ లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి , జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ బ్యాంకర్లను కోరారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్‌హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ ,కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆధ్వర్యంలో బ్యాంకు కోఆర్డినేటర్లు, నగదు రవాణా ఏజెన్సీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాంకు కోఆర్డినేటర్లకు నగదు రవాణా ఏజెన్సీలకు ఎన్నికల నియమావళి, నగదు రవాణా మార్గదర్శకాలు వివరించారు. ఈసందర్భంగా రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిబంధనల మేరకు నడుచుకోవాలని పారదర్శక, స్వేచ్ఛాయుత ఎన్నికలకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. నగదు రవాణాలో సరైన ఆధారాలు లేని ఏజెన్సీలు ,బ్యాంకు కోఆర్డినేటర్స్ వాహనాలను సీజ్ చేసే అధికారం ఉన్నందున అధికారిక అనుమతి పత్రాలతో బ్యాంకు నుంచి ఏటిఎంలకు రవాణా తదితర అంశాలపై వివరించారు.



బ్యాంకర్ల సమావేశంలో కమిషనర్ రోనాల్డ్‌రోస్, సిపి శ్రీనివాస్ రెడ్డి

ఎవరైనా బ్యాంక్ ఖాతాలో ప్రతిరోజు లక్షల రూపాయల నగదు డిపాజిట్ చేసినా విత్‌డ్రా చేసినా ,ఆదేవిధంగా 10లక్షలుపైబడి నగదు ట్రాన్స్‌క్షన్ చేసినా ఆయా వివరాలను బ్యాంకు అధికారులు అందించాలని కోరారు. పదిలక్షలకు పైబడిన లావాదేవీలకు సంబంధించి ఆదాయపన్ను శాఖకు వివరాలు అందించడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో అడిషనల్ పోలీస్ కమిషనర్ విక్రం సింగ్ మాన్, ఆర్‌బిఐ మేనేజర్ అంకిత్ అగర్వాల్, ఎల్‌డిఎం సుబ్రహ్మణ్యం, ఎలక్షన్ ఎక్స్‌పెండేషనర్ మానిటరింగ్ ఆఫీసర్ శరత్‌చంద్ర, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## వరుస క్రమంలో పోస్టులు భర్తీ చేయాలి

**గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులకు న్యాయం చేయాలి: రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**



ధర్నాలో నినాదాలు చేస్తున్న గురుకుల అభ్యర్థులు

ధర్నాచౌక్, మార్చి 7, ప్రభాతవార్త: గురుకుల పాఠశాలలో పోస్టులను వరుస క్రమంలో భర్తీ చేసి, గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయ నియామకాల్లో ఒక్క పోస్టు కూడా బ్యాక్ లాగ్ ఏర్పడకుండా మొత్తం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులు ఏ.రాజు, సైదులు, అశోక్ మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయ పోస్టులకు చాలా మంది అన్ని పోస్టులకు పరీక్షలు రాశారని, చాలా ఎక్కువ మంది ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు ఎంపిక అయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి, గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు జయశంకర్, సత్యనారాయణ, కాంతారావు, దత్తాత్రేయ, అస్మా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణ మణిహారం ఎలివేటెడ్ కారిడార్

**ప్యాట్నీ సెంటర్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ వరకు మెరుగుపడనున్న రవాణా వ్యవస్థ**

**ఆరు లైన్ల రోడ్డుతో మెడ్చెల్, శామీర్‌పేట్ పరిసర ప్రాంతాలకు మహార్ధశ**



అల్వాల్, మార్చి 7 ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణా మణిహారంగా రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ నిలవనున్నది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడం సురక్షితమైన సమర్ధవంతమైన అహ్లాదకరమైన ప్రయాణానికి కారిడార్ దోహదం చేస్తుంది. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు 18.10 కిలోమీటర్లు కారిడార్ నిర్మాణం జరుగుతంది. వెస్ట్‌మారేడ్‌పల్లి, ఖార్కానా, తిరిమలగిరి, లాల్‌బజార్, లోతుకుంట, అల్వాల్, బొల్లారం, తూంకుంట, శామీర్‌పేట్ ప్రాంతాలు మీదుగా సాగుతుంది. ఆరు లైన్ల వెడల్పు(1.5 మీటర్లు) 25.5 మీటర్లు గ్రౌండ్ లెవెల్‌లో మొత్తం రోడ్డు మార్గం ఉంటుంది. ఇరువైపులా మరలా సర్వీసు రోడ్డును ఏర్పాటు చేస్తారు. కారిడార్ ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంప్‌లు తిరిమలగిరి జంక్షన్, అల్వాల్ జంక్షన్ వద్ద ఉంటాయి. సిగ్నలైజ్డ్ జంక్షన్‌లను తొలగించడం, ఇంధనం, ప్రయాణ ఖర్చులను తగ్గించడం, నగరం నుంచి ఓఆర్ఆర్‌కు అడ్డంకి లేని అను సంధానం, పర్యావరణ సమతుల్యతలు ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యాలుగా ఉన్నాయి. నగరానికి కూతవేటు దూరంలో ఉన్న మెడ్చెల్, శామీర్‌పేట్ పరిసర ప్రాంతాలు పారిశ్రామి కంగా గణనీయమైన మార్పులకు అవకాశం ఉంటుంది. తెలంగాణా ఉత్తర ప్రాంతాలకు రవాణా వ్యవస్థల అనుసంధానికి తోడ్పడనున్నది. నగరం నుంచి అదిలాబాద్ వరకు ఎటువంటి ఆటంకాలు లేని రవాణాకు ఆస్కారం కలుగుతుంది. 2,232 కోట్లు వ్యయం కానున్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నది. గురువారం సీఎం రేవంత్ రెడ్డి అల్వాల్ టిమ్స్ సమీపంలో ఎలివేటెడ్ కారిడార్‌కు శంఖుస్థాపన చేయడంతో అందరి దృష్టి ప్రధానంగా ఉత్తర తెలంగాణాకు వారధిగా పేర్కొనే రాజీవ్ రహదారి వైపు మళ్ళనున్నది. కారిడార్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కేంద్ర రక్షణ శాఖ, రాష్ట్ర ప్రభు త్వాలు మద్య ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవలంభిస్తునన్న నేపద్యంలో అంతా సాఫీగా సాగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఆ దిశగా రెండు శాఖలు ముందగు వేశాయి. రక్షణ శాఖ భూమి 113.48 ఎకరాలు, ప్రైవేటు భూమి 83.72 ఎకరాలుగా తేల్చారు. ప్రధానంగా ప్యాట్నీ సెంటర్ నుంచి హాకీంపేట్ వరకు భారీ సంఖ్యలో ప్రేవేటు భూములు ఉన్నాయి. ప్రైవేటు ఆస్తులు సేకరణకు అనేక బారిష్టాలను అధిక మించాల్సి ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోకి వచ్చే ప్రైవేటు వ్యక్తులకు నష్ట పరిహారం బోర్డు ఇవ్వనున్నది. జింఖానా గ్రౌండ్ నుంచి క్లబ్ మీదుగా విక్రంపురి, ఖార్కానా, తిరిమలగిరి, లాల్‌బజార్, లోతుకుంట, అల్వాల్, బొల్లారం, హాకీంపేట్‌ల లో ప్రైవేటు ఆస్తులు సేకరణ అంత తేలిక కాదు. నష్ట పరిహారం విషయంలో ప్రైవేటు వ్యక్తులను అంత తేలికకగా ఒప్పించడం కష్టమే. ప్రజావసరాలు కోసం ప్రైవేటు భూములు ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకునే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఈ ప్రక్రియిలో కొంత జాప్యం జరిగినా ప్రభుత్వ నిర్ణయమే అంతిమంగా నిలుస్తుంది. రక్షణశాఖ ఆస్తులు భారీగా ఎలివేటెడ్ కారిడార్‌లో పోనున్నాయి. ఖర్కానా నుంచి హాకీంపేట్ వరకు ప్రస్తుతం రాజీవ్ రహదారికి రెండు వైపులా భారీగా సైనిక విభాగాలు కొలువు తీరడం జరిగింది. రక్షణ మంత్రిత్వ శాఖతో స్వ యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదింపులు జరి పారు. భూములు ఇవ్వరదానికి ఆ శాఖ పచ్చ జెండా ఊపింది.

**పరిశ్రమలు రాకకు అవకాశం..**

నగరం నుంచి నేరుగా శివారు ప్రాంతాలకు ఎలివేటెడ్ కారిడార్ ద్వారా రోడ్డు అనుసం దానం కలుగుతున్న నేపధ్యంలో భారీగా పరిశ్ర మలు స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తిని కనపరిచే అవకాశాలు ఉంటాయి. కారిడార్ ఏర్పాటుకు సీఎం శంఖుస్థాపన చేయనున్నారనే వార్త నేపధ్యంలో గత కొద్ది రోజులుగా మెడ్చెల్, శామీర్‌పేట్, కీసర పరిసర ప్రాంతాలులో భూములు కొనుగోలుకు సంబంధించి కార్యకలాపాలులో వేగం పెరిగిందని తెలుస్తోంది.

## హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త : ఓ యువకుడిని హత్య చేసిన కేసులో అత్తాపూర్ పోలీసులు గురువారం ఐదుగురు నింధితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చారు. పోలీసులు తెలిసిన వివరాలు కథనం ప్రకారం.. పాతకక్షలు కారణంగా బాలాపూర్ షహీన్‌నగర్‌కు చెందిన యాసిన్‌తో పాటు అతని నలుగురు అనుచరులు కలిసి ఈ నెల 5వ తేదీ మిగతా సిటీ 2వ పేజీలో

# మణికొండ మున్సిపాలిటీ పరిధిలో భారీగా కూల్చివేతలు

**పెద్ద చెరువు బఫర్‌జోన్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం**

**కూల్చివేతలు ఆపాలంటూ తహసీల్దార్‌ను బెదిరించిన బిఆర్ఎస్ నేత గోవర్ధన్**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి**



మణికొండ మున్సిపల్ నెక్‌నాంపూర్‌లోని పెద్ద చెరువు బఫర్ జోన్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూలుస్తున్న అధికారులు

నార్సింగి, మార్చి 7 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్‌నాంపూర్ పెద్ద చెరువు బఫర్ జోన్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. గురువారం ఉదయం నుంచే భారీ పోలీసు బందోబస్తు మధ్య గండిపేట్ మండల రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు ఈ కూల్చివేతలను చేపట్టారు. నిర్మాణం పూర్తయిన 5.విల్లాలు, నిర్మాణ దశలో ఉన్న 4.విల్లాలను రెండు జేసీబీల సహాయంతో కూల్చి వేశారు. కూల్చివేతలు చేపట్ట వద్దంటూ మొదట్లో నిర్మాణందారులు అడ్డు పడ్డారు. నిబంధనలకు విరుద్దంగా నిర్మాణాలు చేపట్టడం నేరమని, ఇప్పుడు మా విధులకు అడ్డు పడడం కూడా నేరమే అవుతుందని అధికారులు పేర్కొనడంతో వెనక్కి తగ్గారు. కూల్చివేతలు చేస్తున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నేత గోవర్ధన్ గండిపేట మండల తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లి వెంటనే కూల్చివేతలు ఆపాలని, పరుష పదజాలంతో మాట్లాడుతూ, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి విధులకు ఆటంకం కలిగించారు. ఈ క్రమంలో కొంత సమయం ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. ఎవరితో ఏమి మాట్లాడుతున్నావో తెలుస్తుందా? ఈ మండలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై నేనూ ఫిర్యాదు చేస్తా, వాటిని కూల్చి వేయాలంటూ గోవర్ధన్ తహసీల్దార్‌పై మిగతా సిటీ 3వ పేజీలో

## కాంగ్రెస్ కార్యకర్తగా డిసి పని చేస్తున్నారు

**బిఆర్ఎస్ కార్పొరేటర్లు.. డిసిపై పోలీసులకు ఫిర్యాదు**


మీడియాతో కార్పొరేటర్లు

అల్వాల్, మార్చి 7 ప్రభాతవార్త: అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్నారని బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నేతలు ధ్వజమెత్తారు. గురువారం అల్వాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిసి పనితీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. ఎల్ఆర్ఎస్‌పై ధర్నా సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తనను బెదిరించారని పోలీసులకు డిసి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేశారు. డిసి ఫిర్యాదుతో ఎమ్మెల్యేతో పాటుగా ఇద్దరు బిఆర్ఎస్ నేతలుపై కేసులు నమోదు అయ్యాయి. కేసులు నేపధ్యంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, దోలి రమేష్, పరమేష్‌లు మట్లాడుతూ అక్రమ కేసులకు తాము భయపడేది లేదన్నారు. ఆందోళన సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నారనే కనీస గౌరవం లేకుండా అరగంటకు పైగా కారులోనే కూర్చున్న డిసిని ఏమి అనాలని ప్రశ్నించారు. ధర్నా చేస్తున్న వారి పైకి కారును తీసుకుని రావడం ఎంత వరకు సమంజసమని తెలిపారు. ఈ సమావేశంలో నేతలు అనీల్ కిషోర్, హనుమంతరావు, మదుసూధన్ రెడ్డి, మోసిన్, మల్లేష్ గౌడ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మహాశివరాత్రి.. బ్రహ్మోత్సవాలు

నాంపల్లి, మార్చి 7 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ వారి ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 9 శనివారం వరకు ఆలయ సంప్రదాయానుసారం మహా శివరాత్రి ఉత్సవాలు, పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలు గణపతిపూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, మృత్సంగ్రహణం, అంకురారోపణ, అఖండ దీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, ధ్వజపటాధివాసం తదితర కార్యక్రమాలతో ప్రారంభమై గురువారం ఉదయం 8.30ల నుండి యాగశాల ప్రవేశం, సోమకుంభ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతిహోమం, మూలమంత్ర, మూర్తిమంత్ర హోమములు, ధ్వజాధిహోమం, ధ్వజారోహణం, రాత్రి 7గంటల నుండి భేరి పూజ, తాడనం, నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణం, నివేదన, తీర్థప్రసాద వితరణలు వేదపండితులు, అర్చకస్వాములు మంత్రోచ్చారణలతో దివ్యంగా జరుపబడ్డాయి.

## రంజాన్ పండుగకు పటిష్టమైన ఏర్పాట్లు

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త: రాబోయే రంజాన్ పండుగకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. రంజాన్ పండుగ సమీపిస్తున్న సందర్భంగా గురువారం భోలక్‌పూర్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో వివిధ శాఖల అధికారులతో, ముషీరాబాద్‌లోని వివిద మజీద్‌ల పెద్దలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ సందర్భంగా మజీద్‌లకు కావల్సిన సౌకర్యాల గురించి ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా మజీద్‌లలో, మజీద్ పరిసరాలలో 24 గంటలూ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎంహెచ్ఓ మైత్రేయి, వాటర్ వర్క్స్ నారాయణగూడ డీజీఎం రామకృష్ణ, స్ట్రీట్ లైట్ డీజీఎం జ్యోతిర్మయి, జీహెచ్ఎంసీ డిఈ సన్నీ, అంజుమన్ అధ్యక్షులు అఫ్తర్ అలీ, ఐరన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదమ్, జమా మజీద్ అధ్యక్షులు మహ్మద్ నజీర్ అలీ, ఫాతిమా మజీద్ అధ్యక్షులు ఎం.జహంగీర్, భోలక్‌పూర్ నాయకులు మహ్మద్ అలీ, రహీం, చాంద్‌పాషా, ఇస్మాయిల్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ధర్నా హాస్యాస్పదం: కాంగ్రెస్ నేత కిషోర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కిషోర్‌రెడ్డి

దుండిగల్, మార్చి 7 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు దయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొంగునూరి కిషోర్‌రెడ్డి హెద్దేవా చేశారు. బిఆర్ఎస్ ధర్నా తీరుపై గురువారం ఆయన డి.పోచంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌పై బిఆర్ఎస్ చేపట్టిన ధర్నా హాస్యాస్పదంగా ఉంది. 20లక్షలకు పైగా ఎల్ఎఆర్ఎస్ ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్‌లను క్లియర్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు మాట్లాడుతున్నారని, దళితుడు ముఖ్యమంత్రి, కేజి టూ పీజి విద్య, ప్రతి దళితునికి దళితబంధు, ఉచితంగా డబుల్‌ఇండ్లు ఇస్తామని మోసం చేసింది వారి బిఆర్ఎస్ పార్టీ కాదా అన్నారు. ప్రజలను మోసం చేసినందుకే అధికారాన్ని ఊడదీసి ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌కు బుద్ది రాలేదన్నారు. మేడిగడ్డ పిల్లర్లు ఎందుకు కుంగినయ్, లిక్కర్‌స్కామ్ కవిత ఎందుకు ఇరుక్కుందని కెసిఆర్ ఇంటి ముందు బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాదుయాదవ్, ప్రేమ్‌కుమార్, ఎండి.అక్బర్, కుమార్‌యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు సముచిత స్థానం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ : బండి రమేష్


మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 7, ప్రభాతవార్త : మహిళలకు సముచిత స్థానం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలానగర్ పార్టీ కార్యాలయంలో గురువారం మల్కాజగిరి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వనజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమందితో ఆమె బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం బండి రమేష్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడానికి ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ముందుకు వస్తున్న నేతలకు నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలుకుతున్నామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి, రాష్ట్ర మహిళా నాయకురాలు, ఉపాధ్యక్షురాలు పుష్పారెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, సాధుప్రతాప్‌రెడ్డి, కెపిహెచ్‌బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, స్వరూప, మేకల, మైఖేల్, దేవసహాయం, సంజీవరావు, ఫణీంద్ర, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ 2022-23



ఆర్టీసీ ఎండి చేతులమీదుగా అవార్డును అందుకుంటున్న వరప్రసాద్

మలక్‌పేట, మార్చి 7 ప్రభాతవార్త : కళాభవన్‌లో గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ 2022-23 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, విసి అండ్ ఎండి సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడారం జాతరలో పని చేసి మంచి ప్రతిభను కనబరిచిన సిబ్బందికి, సూపర్‌వైజర్స్, డిపో మేనేజర్‌లకు, డిప్యూటీ మేనేజర్లకు, రీజినల్ మేనేజర్‌లకు అదే విధంగా దసరా పండుగ సంద్భంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసి లక్కీ డ్రా విన్నర్‌లకు బహుమతి ప్రధానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫెర్మాఫార్మెన్స్ ఆధారంగా 2022-23 సంవత్సరానికిగాను మొత్తం 11 రీజియన్‌లలో హైదరాబాద్ రీజియన్ మొదటి స్థానంలో నిలిచింది. హైదరాబాద్ రీజినల్ మేనేజర్ వరప్రసాద్ వారి టీమ్‌తో బహుమతులను అందుకున్నారు. అదేవిధంగా దిల్‌సుక్‌నగర్ డిపో మేనేజర్ డి.హరి బెస్ట్ డిపో మేనేజర్‌గా మంత్రి ప్రభాకర్, సజ్జనార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. దిల్‌సుక్‌నగర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ వెంకన్న, ఎడిసిలు ఎంవిఎన్‌రావు, ఎస్.బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## మహిళల అభివృద్దితోనే దేశం పురోభివృద్ది

సైఫాబాద్, మార్చి 7 ప్రభాతవార్త: మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని లోకదళ్ పార్టీ జాతీయ కార్యదర్శి పి.వెంకటరాజేశ్వర్‌రావు చెప్పారు. దశాబ్దాలపాటు చట్టసభలలో మహిళా బిల్లు పెండింగ్‌లో కొనసాగి ఎట్టకేలకు బిల్లు పాసైన నేపధ్యంలో మహిళా బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన మహిళా విభాగం నాయకురాలు రత్నకుమారి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆనేక పథకాలు చేపట్టాయని కాని అమలు జరగడం లేదని, అంతే కాకుండా మహిళలపై రోజురోజుకు హింస, దాడుల, హత్యలు, అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నాయని చట్టాలు ఉన్న అమలు జరగడం లేదని ఆరోపించారు. మహిళలకు సంపూర్ణంగా రక్షణ కల్పించాలని కోరారు. మహిళా విభాగం ప్రతినిధులు లత, లావణ్య, మంగమ్మ, సుభ ద్ర, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైల్ పరుగులు పెట్టించాలి

సైఫాబాద్, మార్చి 7 ప్రభాతవార్త: జెబిఎస్ నుంచి ఫలక్‌నుమా కారిడార్ 11 గ్రీన్ లైన్‌లో భాగంగా ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్లు ఇస్తీర్ణంలో మొదటి దశ హైదరాబాద్ మెట్రో రైలు పనులకు సిఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్తాపన చేయడం ఓల్డ్ సిటి మెత్రటో రైల్ జెఎసి పోరాటాల విజయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ్మా చెప్పారు. అలాగే ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట వరకు మరో 1.5 కిలో మీటర్ పొడిగించి కొత్త ప్రణాళిక ప్రకారం చాంద్రాయణగుట్ట స్టేషన్‌ను ప్రధాన ఇంటర్ ఛేంజ్ స్టేషన్‌గా అభివృద్ధి చేసి నాగోల్ నుంచి రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు మె ట్రో రైల్‌ను పొడిగించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను

**సద్వినియోగపరుచుకోండి : కార్పొరేటర్ దొడ్ల**


మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 7, ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరానలు ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం యువశక్తి మహిళా మండలి ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పిజెఆర్ నగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశినాథ్‌యాదవ్, భాస్కర్, యాదగిరి, మహేష్, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తూటె విజయ్ కుమార్, సామాజికవేత్త మధుబాబు చికిలే, యువశక్తి మహిళా మండలి అధ్యక్షురాలు గణిత, సభ్యులు మాధురి, సరిత, వాసంతి, రాధిక, ఫణికుమార్, మల్లారెడ్డి హాస్పిటల్ బృందం పాల్గొన్నారు.

## చిన్న అనంతగిరి శివాలయంలో వైభవంగా శివరాత్రి మహోత్సవాలు


శివరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న భక్తులు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త : రాంబాగ్‌లోని చిన్న ఆనంతగిరి శివాలయంలో గురువారం అత్యంత వైభవంగా శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ దేవాలయం కమిటి ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు.గురువారం గణపతి హోమం,సుప్రభాత సేవా కార్యక్రమాలు,దేవత విగ్రహాలకు అభిషేకం కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొంద్ర నరసింహ, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కార్యదర్శి కొండమీది హరినాథ్,కోశాధికారి ఎస్.బి.హరినాథ్,ప్రధాన సలహాదారులు కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడమ్ రామేశ్వర రావు,మొంద్రా కొమరయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పిసివోస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త: ఫెర్నాండెజ్ క్లినికల్ న్యూట్రిషియన్ డిపార్ట్‌మెంట్, డైటిక్స్ ఇండియా అసోసియేషన్ ఫర్ పెరెంటల్, ఎంటరల్ న్యూట్రిషన్ (ఐఏపీఈఎన్) తెలంగాణ చాప్టర్‌తో కలిసి కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ ( సిఎంఈ) కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో దయాగ్నస్టిస్ టు వెల్‌బీయింగ్, రీసెంట్ అప్‌డేట్స్ పేరిట పాలిస్టిక్ ఓవేరియన్ సింద్రోమ్ (పిసివోఎస్)పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యంగా హార్మోనల్ ఇంబ్యాలెన్స్, న్యూట్రియెంట్ మేనేజ్‌మెంట్‌పై దృష్టిపెట్టింది. ఈసందర్భంగా ఫెర్నాండెజ్ ఛీప్ డైటీషియన్ అండ్ హెచ్‌వోడి లతా శశి మాట్లాడుతూ పిసివోస్ మేనేజ్‌మెంట్‌పైన సిఈఎంఈ 2024కు అతిథ్యమివ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐఏఈఎన్ భాగస్వామ్యంతో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన పలువురు నిపుణులతో కలిసి పనిచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందులో జంటనగరాల్లోని వివిధ సంస్థలకు చెందిన అబ్‌స్ట్రిషియన్స్, గైనకాలజిస్టు, ఫిజియోథెరపిస్టులు, డైటీషియన్స్, క్రిటికల్ కేర్ ఎక్స్‌పర్ట్ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈచర్చలో హైదరాబాద్, సికింద్రాబాద్‌కు చెందిన 120 మందికి పైగా డైటెక్టివ్ ప్రొఫెషనల్స్, న్యూట్రిషన్ ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

రాత్రి ఎంఎపహాడ్‌లో అదే ప్రాంతానికి చెందిన ఫహీం (21) అనే యువకుడిని హత్య చేశారు.ఈ కేసులో యాసిన్, మహ్మద్ అబ్దుల్ మినహాజ్,మహ్మద్ ఖయ్యుం,ఒబైద్ ఖురేషీలను పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


గండిపేట మండలం కోకాపేట్ గ్రామానికి చెందిన మంగలి కృష్ణకి రూ.52.వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి

## మహిళా సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

**సీఐటియూ నగర అధ్యక్షులు జే.కుమారస్వామి**


సీఐటియూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త: మహిళా సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని సీఐటియూ నగర అధ్యక్షులు జే.కుమారస్వామి డిమాండ్ చేశారు. గురువారం అందర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబర్‌పేటలోని భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డా బతుకమ్మ కుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు నేటికీ మహిళలను ద్వితీయశ్రేణి పౌరులుగానే చూస్తూ వారి హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తూ ఉన్నా ఇంకా వారిని చిన్నచూపు చూస్తున్నారని, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో మహిళలకు కనీస సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, లేబర్ అడ్డాలపై మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు, షెడ్లు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. సీఐటియూ అంబర్‌పేట కన్వీనర్ జి.రాములు, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.సుబ్బారావు, అడ్డా నాయకులు వీర్య, తిరుపతి, మహిళా నాయకులు కాంతి, వీరమ్మ, రాణి, రమ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు సమస్యను పరిష్కరించాలి


బండ్లగూడ కార్పొరేషన్‌లోని 18.వ,వార్డులో కరెంటు సమస్యను పరిష్కరించాలని ఏడీఇకి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్

నార్సింగి, మార్చి 7 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లోని 18.వ,వార్డు పరిదిలో కరెంటు సమస్యను వెంటనే పరిష్క రించాలని కోరుతూ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ ఏడీఇకి వినతివత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18.వ,వార్డు పరిధిలోని శ్రీసాయి కాలనీ, వివేకానంద కాలనీ, ఓంనగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వీరబ్రహ్మేంద్ర కాలనీ, తరుచూ కరెంటు సరఫరాలో హెచ్చు తగ్గులు వస్తుండడం వలన విద్యుత్ పరికరాలు, సామాగ్రి కాలిపోతున్నాయన్నారు. వేసవి కాలం కావడం వలన విద్యుత్ వాడకం అధికమైందని, డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా లేక పోవడం వల్లనే ఈ సమస్య ఏర్పడుతుందని తెలిపారు. మున్సిపల్ నిధులతో కొన్ని కాలనీల్లో వేసిన కరెంటు స్థంభాలకు త్రిఫేజ్ కరెంటు వైర్లను లాగాలని, కరెంటు సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరినట్లు శ్రీలత గౌడ్ తెలిపారు. ఇందుకు ఏడీఇ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారని వివరించారు.

## 9న గ్లోబల్ ఎడ్యూకేషన్ ఫెయిర్

హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త: విద్యార్థుల తమ ఉన్నత విద్యాభ్యాసం, ఉత్తమ ఎంపికలను చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు, సలహాలు అందించేందుకు ఈనెల 9న బంజారాహిల్స్‌లో హయత్‌ప్లేస్‌లో గ్లోబల్ ఎడ్యూకేషన్ ఫెయిర్ ను నిర్వహించనున్నట్లు గ్లోబల్‌ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ అలపాటి తెలిపారు. ఈమేరకు గురువారం బేగంపేట్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యను అభ్యసించాలన్న ఆశ విద్యార్థుల్లో పెరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో యుకె, ఆస్ట్రేలియా, సింగపూర్, దుబాయ్, ఐర్లాండ్, యూరప్‌దేశాల్లోని 30 అగ్రశ్రేణి విశ్వద్యాయల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు వారితో నేరుగా సంప్రదించి కాలేజీ కోర్సులు , ఫీజులు, స్కాలర్‌షిప్ వంటి విషయాలు తెలుసుకోవచ్చునన్నారు. కావున విద్యార్తులందరూ అధిక సంఖ్యలో హాజరై ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్లాటు కబ్జా కేసులో బిఆర్ఎస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ అరెస్టు

గచ్చిబౌలి, మార్చి 7 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి ప్రధాన అనుచరుడిగా ఉన్న శ్రీనివాస్‌యాదవ్ మాదాపూర్‌లో ఓ వెయ్యి గజాల ప్లాటును కబ్జా చేయడంతో పాటు యజమానిని డబ్బులు డిమాండ్ చేయడం, చంపుతానని బెదిరించడంతో మాదాపూర్ పోలీసులు శ్రీనివాస్‌యాదవ్ మీద కేసు నమోదు చేసి ఆరెస్టు చేశారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... శేరిలింగంపల్లి మండలం గుట్టలభేగంపేట పరిధిలోని సర్వే నెంబరు 4పి, 5పి, 6పిలలో ఉన్న బాలమ్‌రాజ్ హౌజింగ్ సొసైటీలోని ప్లాట్ నెంబర్లు 61,61ఎ లను ఓ వ్యక్తి 1994లో బాధిత మహిళ కొనుగోలు చేసింది. ఒక్కో ప్లాటు విస్తీర్ణం 500 గజాలు ఉండగా, రెండు ప్లాట్లు కలిపి మొత్తం 1వెయ్యి గజాల విస్తీర్ణంలో ఉన్నాయి. అనంతర కాలంలో సదరు యజమాని అమెరికాకు వెళ్లగా ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ ప్లాట్ల మీద కన్నేసిన మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రగుండ్ల శ్రీనివాస్‌యాదవ్ కబ్జా చేశాడు. మొత్తం రెండు ప్లాట్లను తన ఆధీనంలోకి తీసుకున్న శ్రీనివాస్‌యాదవ్ సదరు స్థలంలో రాజు క్రికెట్ ఆకాడమీ పేరుతో వాణిజ్య సముదాయాన్ని ఏర్పాటు చేశాడు. మిగిలిన స్థలాన్ని డంపింగ్ యార్డుగా మార్చి చెత్త వేశాడు. అదే స్థలంలో కొన్ని గుడిసెలు వేసి తన మనుషులను ఉంచాడు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన మహిళ తన ప్లాట్లు కబ్జాకు గురయ్యాయని తెలుసుకొని తన ప్లాట్లను ఖాళీ చేయాలని శ్రీనివాస్‌యాదవ్‌ను ప్రశ్నించగా, మహిళను చంపుతానని శ్రీనివాస్‌యాదవ్ బెదిరించాడు.


రంగానగర్ కాలనీ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అలంకరణ

## ఆలయాల అలంకరణ

కుత్బుల్లాపూర్, మార్చి 7 ప్రభాతవార్త : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేదీవ్యమానంగా శివాలయాల అలంకరణ జరుగుతుంది. చింతల్ డివిజన్ రంగానగర్‌కాలనీలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగాణం గత కొన్ని రోజులుగా అలంకరణలో ప్రత్యేకత ఉట్టిపడేలా కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. రంగానగర్ సంక్షేమసంఘ అధ్యక్షులు, ఆలయకమిటీ నిర్వాహకులు బండారు వరప్రసాద్‌గుప్తా నాయకత్వంలో శివరాత్రి పర్వదిన ఏర్పాట్లలో పోటీపడుతున్నారు. విద్యుత్‌దీపాల కాంతులతో అంగరంగ వైభవంగా అలంకరణ ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు బండారు వరప్రసాద్‌గుప్తా తెలిపారు. శివరాత్రి ఉదయం ఐదుగంటల నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక పూజాకార్యక్రమాలు రాత్రిమొత్తం జాగారాలతో, భజనలు, కీర్తనలు, శివపార్వతుల కళ్యాణంతో కన్నులపండువగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు పక్కన గుర్తు తెలియని మృతదేహం



సికింద్రాబాద్, మార్చి 7 ప్రభాతవార్త: రోడ్డు పక్కన పడిఉన్న గుర్తు తెలియని వ్యక్తి మీతదేహాన్ని చిలకలగూడ పోలీసులు స్వాధీనం చేసుకొని గాంధీమార్చురికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలగూడ చౌరస్తా నుండి చిలకలగూడ వచ్చే దారిలో రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని (28) మృతదేహం పడి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుడి ఒంటిపై గాయాలు కనిపిస్తుండడంతో పోలీసులు ఎక్కడో హత్యచేసి ఇక్కడ పడేసినట్లుగా భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్కూళ్లలో వారానికి ఒక్కరోజైన మార్షల్ ఆర్ట్స్ నేర్పించాలి

**సినీనటుడు సుమన్ తల్వార్**

హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త: రెండు తెలుగు రాష్ట్రాలల్లో విద్యార్థులకు వారానికి ఒక్కరోజైనా మార్షల్ ఆర్ట్స్ కార్యక్రమం నిర్వహించాలని సినీహీరో తల్వార్ సుమన్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో షోటకన్ కరాటే అండ్ కుంగ్‌ఫూ అకాడమీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సి.రాజు ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీనికి సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ భారతదేశంలో మహిళలకు తగిన గౌరవం దక్కడం లేదని వారికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించినప్పుడే సమాజం గర్విస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలను మార్షల్‌ఆర్ట్స్ చేర్పించి ప్రోత్సహించాలని తద్వారా తమను తాము రక్షించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు ఇది అవసరని పాఠశాలల్లో దీనికి ప్రత్యేక క్లాసులు పెట్టాలన్నారు. ఈసందర్భంగా కరాటే విద్యార్థులకు బ్లాక్‌బెల్టులు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు.

## ఎన్నికల నియమావళి పట్ల పూర్తి అవగాహణ, అప్రమత్తత అవసరం

**కుత్బుల్లాపూర్ ఎన్నికల అధికారి వడ్డేపల్లి నర్సింహ్మా**

కుత్బుల్లాపూర్, మార్చి 7 ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరు జాబితా సవరణ నుండి మొదలుకుని జాబితా తయారీ పారదర్శకంగా వుండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి వడ్డేపల్లి నర్సింహ్మా ఆదేశించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బూత్ స్థాయి అధికారులు, సిబ్బందితో కూడిన సమావేశం సర్కిల్ సమావేశమందిరంలో గాజులరామారం ఉప ఎన్నికల అధికారి మల్లారెడ్డి, రెండు సర్కిళ్ల సహాయ ఎన్నికల అధికారులు నర్సింగ్‌రావు, ఉదయ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా బూత్‌లెవెల్ అధికారులు ఓటర్ల జాబితా తయారు చేయటంలోనూ, రెండు అంతకంటే ఎక్కువగా ఓట్లు నమోదైతే వాటిని తొలగించడం, చనిపోయిన వారిఓట్లను గుర్తించి జాబితాను తొలగించేందుకు చర్యలు చేపట్టడం వంటి అనేక అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఓటరు జాబితాలో తలెత్తే సమస్యలపై బూత్‌లెవెల్ అధికారులను వివిధ సందేహాలను అడిగి తెలుసుకుని సూచనలు చేశారు.

## రచయిత నెమలికంటి వ్యక్తిత్వానికి నిదర్శనం ముగింపులేని కథలు

**వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్**


ముగింపులేని కథలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కొలకలూరి ఇనాక్, పార్వతీశం, దైవజ్ఞశర్మ, జగన్నాథశర్మ, శ్యాంప్రసాద్

రవీంద్రభారతి, మార్చి 7 ప్రభాతవార్త : విభిన్న ప్రముఖ్య పదవుల్లో ప్రభుత్వంలో పనిచేసిన నెమలికంటి తారక రామారావుకు అసాధారణ ప్రజ్ఞావంతుడు, సాహిత్యం, నాటకం మీద ఉన్న మక్కువని, విద్యార్థి దశనుండే చాలా కథలు వ్రాసారని, మంచి రచయితగా రూపుదిద్దుకుంటాడనుకుంటే గొప్ప నటుడు, దర్శకుడు గా, నాటక సినీ రచయితగా, కథారచయితగా పరిణతిచెందారని, ఆయన రచించిన ముగింపులేని కథలు వ్యక్తిత్వానికి నిదర్శమని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ముగింపులేని కథల్లో ఎన్నో మంచి కథలు, కాకరకాయలు పేరుతో చిన్నచిన్న చమత్కారమైన విషయాలు 60-70 ఉన్నాయని, అవి చదివితే సాహిత్య చరిత్ర, సమకాలీన కవుల జీవితాలు తెలుస్తాయన్నారు. రామారావుకు భార్య ఇచ్చిన కాఫీ తాగుతూ సిగరెట్ కాల్చడం చాలా ఇష్టమని, అందుకే ఆయన రచనల్లో సిగరెట్‌లేని కథలుండవని చమత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆత్మీయ అతిథులు ఆచార్య ఆర్.గణేశ్వరరావు, కె.హరీష్‌రెడ్డి, జె.సాంబశివరావు, దైవజ్ఞశర్మ, పుస్తక రచయిత నెమలికంటి తారక రామారావు తదితరులతో కలిసి ముగింపులేని కథలు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

### కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను కలిసిన పిసిసినేత డాక్టర్ సత్యం శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 7, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఓబేదుల్లా కొత్వాల్‌ని, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన దీపక్ జాన్‌ని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో)గా సీనియర్ జర్నలిస్ట్ వి.శ్రీనివాస రావుని పిసిసి సభ్యులు టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మోడీ సుపరిపాలనే బిజెపిని గెలిపిస్తుంది: కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 7 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడి సుపరిపాలనే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తాయని మాజీ ఎంపి, చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోనున్న నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో గురువారం బిజెపి ముఖ్య నాయకులు, కార్పొరేటర్ల సమావేశం జరిగింది. కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొండా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే విజయమని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్రమోడి అందించిన సంక్షేమ ఫలాలు బిజెపిని విజయతీరాలకు చేరుస్తాయని అన్నారు. కాగా ఎంపి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొదటి సారిగా పార్టీ సమావేశానికి హాజరైన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి తదితరులు శాలువాతో సన్మానించి ఎంపి అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, తోట శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామోజీ శ్రీశైలంచారి, ఏనుగు రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, గడ్డం వెంకటేశ్, జక్కిడి జంగారెడ్డి, రామిడి శూరకర్ణారెడ్డి, కొంతం సంపత్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, గుండె నాగార్జున, వేణుగౌడ్, వీరకర్ణారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేగవంతంగా డివిజన్లలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : లచ్చిరెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, మార్చి 7 ప్రభాతవార్త :** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించి, త్వరతగతిన పనులు పూర్తి చేయాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఎపిఆర్ క్రిస్టల్ ఎవెన్యూ సమీపంలో జరుగుతున్న స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్‌లైన్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుంఢ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నందకిషోర్, లక్ష్మీపతి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేయాలి: కార్పొరేటర్ శ్వేత



మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, మార్చి 7 ప్రభాతవార్త:** మహిళా దినోత్సవం సందర్భంగా బిజెపి మజ్దూర్ సెల్ అధ్వర్యంలో మనోహర్ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి, బిజెఎంసి మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జంగం శ్వేత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, స్వాతి, సునీత, వినోద్ కుమార్, హారిక తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో బిజెపి జెండా ఎగురవేస్తాం : భాగ్యలక్ష్మి



మాధవిలతను సన్మానిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, సురేందర్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, మార్చి 7 ప్రభాతవార్త :** హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో బిజెపి జెండా ఎగురవేస్తామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. హైదరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి కొంపెల్ల మాధవిలతను కలిసి పుష్పగుచ్ఛాలను అంజదేసి ఘనంగా సన్మానించారు. అదే విధంగా భాగ్యనగర్ బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛాలన అందేసి అభినందనలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గెలుపు వ్యూహాలు పాతనగరంలోని ఓటర్ల శైలి తదితర అంశాలగురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, కొప్పుల దినేష్, గజానంద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసనం, నైపుణ్యాభివృద్ధికి లార్డ్స్ కృషి

**సరూర్‌నగర్, మార్చి 7 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో అభ్యసనం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి లార్డ్స్ విద్యా సంస్థలు కృషి చేస్తున్నాయని ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. గురువారం మీర్‌పేట్ ఆర్ఎన్‌రెడ్డినగర్‌లోని లార్డ్స్ పాఠశాలలో అభ్యసనం, నైపుణ్యాభివృద్ధిలకు సంబంధించిన క్రీడో కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప ప్రావీణ్యం గల వారుగా తయారుకావడానికి క్రీడో కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ మేరకు దానిపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి మంచి స్పందన లభిస్తున్నదని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్‌కుమార్, ప్రిన్సిపాల్ కిషన్‌రావు, క్రీడో ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: మేయర్ చిగిరింత పారిజాత



మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తున్న పారిజాత

**సరూర్‌నగర్, మార్చి 7 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ లిబ్రా ఎవెన్యూ కాలనీలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. లియో కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి మహిళలతో కలిసి కేకును కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లియోకేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లత, భారతి, నీలిమ, వనజ రామ్‌శెట్టి, జ్యోతి, కల్పన., స్వాతి, మెహంది, ప్రియాంక, తనుజ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఎంపి బిఆర్ఎస్ టికెట్‌ను తనకు కేటాయించాలి : లాయఖ్ అలీ




మహమూద్ అలీకి వినతి పత్రం సమర్పిస్తున్న లాయఖ్ అలీ

**మలక్‌పేట, మార్చి 7 ప్రభాతవార్త :** త్వరలో జరగున్ను పార్లమెంట్ ఎన్నికలలో హైదరాబాద్ ఎంపి బిఆర్ఎస్ టికెట్‌ను తనకు కేటాయించాలని మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి లాయఖ్ అలీ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆజంపురలోని పార్టీ కార్యాలయంలో మాజీ హోంమంత్రి మహమూద్‌అలీని కలిసి హైదరాబాద్ ఎంపి టికెట్‌ను తనకు కేటాయించాలని కోరుతూ తన బయోడేటాను లాయఖ్‌అలీ అందజేసారు. అదే విధంగా మైనార్టీ ఇంఛార్జి బద్రుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో సుమారు 80శాతం ముస్లీంలు బిఆర్ఎస్‌కే ఓటు వేసారన్నారు. లాయఖ్ అలీ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకోసం ఎంతో కృషిచేసామని పేర్కొన్నారు.

## గిరిజనులపై దాడి చేసిన ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలి

**ఎల్.బి.నగర్, మార్చి 7 ప్రభాతవార్త:** గిరిజనులపై దాడి చేసిన ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్‌కేపురం డివిజన్ ఎన్‌టిఆర్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ గిరిజన సంఘం బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు యం.గోపినాయక్, బంజారా సేవా సంఘం యన్‌టిఆర్‌నగర్ అధ్యక్షులు వంకడావత్ జగన్ నాయక్ మాట్లాడుతు వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొమ్మరాసి పేట మండలం ముదుమ ముల తండా వాసులు ఫిబ్రవరి 15 న సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలో డిజే బాక్షులు వినయోగించారాని మార్చి 1 న దశరథ్ నాయక్, కిరణ్‌నాయక్‌లను బొమ్మరాసిపేట యస్ఐ భరద్వాజ్ రెడ్డి పిలిపించి ఇష్టారాజ్యంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సై పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే. ప్రమ్ నాయక్, కే.కృష్ణనాయక్, సక్ర్యనాయక్, శంకర్‌నాయక్, శివలక్ష్మణ్, నర్సింహా, రజనీకాంత్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ డివిజన్ అభివృద్దికి నిధులు



అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ తదితరులు

**ఉప్పల్, మార్చి 7 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు రామంతాపూర్‌లోని పలు సమస్యలపై మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డీమార్ట్ పక్క నుంచి మెట్ల గల్లి వరకు కొత్త డ్రైనేజీ లైన్లు వేయాలని, భవానీ నగర్ కమ్యూనిటిహాల్ నిర్మించాలని కోరారు. సత్యనగర్, రవీంద్రరెడ్డినగర్, లక్ష్మిశ్రీకాంత్‌నగర్ కాలనీలో డ్రైనేజీ సదుపాయం కల్పించాలని విన్నవించారు. సాయికృష్ణకాలనీలో కొత్త సిసి రోడ్డు నిర్మించాలని విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముస్తాక్, బిఆర్ఎస్ సీనియర్ నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, సూరం శంకర్, బోసాని పవన్, శ్రీనివాస్‌రెడ్డి, ఆపిల్ శ్రీనివాస్, జెసిబి రాజు, స్వప్న, లక్ష్మి, సబిత తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



పోలీసులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

**ఎల్.బి.నగర్, మార్చి 7 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీసీపీ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో డిసిపి ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఫౌండర్ శంకర్, యువత కమిటీ అధ్యక్షులు శివ నేత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముత్తూట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి క్రిష్ణయ్య మాట్లాడుతూ నిత్యం ఉద్యోగ ఒత్తిడితో ఉండే పోలీసులకు తరుచుగా ఆరోగ్యపరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమన్నారు. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసిన రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సభ్యులు ఆనంద్, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ సిఐ రామంజనేయులు, ఎస్సైలు దయాకర్ రెడ్డి, మదు, శంకర్, ఏఎస్ఐలు, కానిస్టేబుల్‌లు, పోలీస్ సిబ్బంది పాల్గొని రక్త పరీక్షలు చేయించుకున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : బలాల



పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ షాహిద్ తదితరులు

**మలక్‌పేట, మార్చి 7 ప్రభాతవార్త :** ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చావుని డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే బలాల కార్పొరేటర్ సాలం షాహిద్‌తో కలిసి పాదయాత్ర చేసి సివరేజ్ పైప్‌లైన్ కలుషిత నీటి సరఫరా, రోడ్లు తదతర సమస్యలగురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. దశలవారిగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు



ఆలయంలో కొలువుదీరిన శివలింగం

**నేరెడ్‌మెట్, మార్చి 7 ప్రభాతవార్త:** వినాయక్‌నగర్‌డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్‌లో ఉన్న శివాలయంలో మహాశివ రాత్రి సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఉదయం 4:30గంటలకు శివుడికి ప్రత్యేక పూజతో పాటు ప్రత్యేక పండ్లతో అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మహాశివరాత్రి పర్వ దినం రోజున సుమారు వందల మంది భక్తులు దేవాలయానికి వచ్చి దర్శనం చేసుకోవడం జరుగుతుందన్నారు. మహాశివరాత్రి పండుగను ఆలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## అభివృద్ధి పనులకు సహకరించాలని డిసిని కలిసిన సుజాతనాయక్




డిసితో కార్పొరేటర్ సుజాతనాయక్ తదితరులు

**వనస్థలిపురం, మార్చి 7 ప్రభాతవార్త :** హస్తినాపురం డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి సహకరించాలని కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానాను గురువారం అధికారి కార్యాలయంలో కలిసి కోరారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని సమస్యలను డిసి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన డిసి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం డిసికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మమత, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సివరేజీ సమస్యలను పరిష్కరించండి : శ్రీవాణి



జిఎం సంతోష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

**ఉప్పల్, మార్చి 7 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలో నెలకొన్న సివరేజి సమస్యలను పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం జలమండలి జిఎం సంతోష్‌కుమార్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని పలు కాలనీలో సివరేజీ సమస్య తీవ్రంగా ఉందని, తాగు నీటి సమస్యతతో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.పలు పనులు పెండింగ్‌లో ఉన్నాయని, కాలనీలు, సంక్షేమ సంఘాల సహకారంతో అన్ని కాలనీలలో డ్రైనేజీ, మంచి నీటి సదుపాయం కల్పిస్తామని తెలిపారు. దీనిపై జిఎం సంతోష్‌కుమార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉప్పల్‌కు అఖండ జ్యోతి యాత్ర

**ఉప్పల్, మార్చి 7 ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మి నరసింహాస్వామి 30వ అఖండ జ్యోతి పాదయాత్ర శుక్రవారం ఉప్పల్‌కు చేరుకుంటుందని అఖండ జ్యోతి యాత్ర కార్యదర్శి మేకల సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 8వ తేదిన నగరంలో యాత్ర ప్రారంభమై సాయంత్రం 6.30గంటలకు ఉప్పల్‌కు చేరుకుంటుందని, ఉప్పల్‌లో భారీఎత్తున స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. భక్తులు, ఉప్పల్ పుర ప్రముఖులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మహిళా శక్తి చాలా గొప్పది : గంగుల




సమావేశంలో మాట్లాడుతున్న గంగుల గోవర్ధన్ రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 7 ప్రభాతవార్త :** మహిళా శక్తి చాలా గొప్పదని మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించాలని మహాత్మా గాంధీ న్యాయ కళాశాల సెక్రెటరీ గంగుల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ చిత్ర లేఅవుట్ లోనే మహాత్మాగాంధీ న్యాయ కళాశాలలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మహిళలు పురుషులతో సమానంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో దూసుకు వెళ్తున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల రక్షణకు సంబంధించి న్యాయపరమైన అంశాల గురించి వివరించారు. మహిళల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణ, అఫ్జల్, ప్రసాద్, కుమార్, విద్యార్థులు రమేష్ ఝాన్సీ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో లబ్ది : ఎమ్మెల్యే



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 7 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో లబ్ధి చేపోతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మారుతినగర్ కు చెందిన సురేష్ కి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సిన నేపథ్యంలో వారి ఆర్థిక స్థితులు బాగాలేక కుటుంబ సభ్యులు సుదీర్‌రెడ్డిని సంప్రదించగా శైలేందర్ కి రూ.1,50 లక్షల ఎల్ ఓసీ చెక్కును గురువారం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుందని అన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పట్టించుకునేది జెఎసి మాత్రమే : లక్ష్మయ్య

**వనస్థలిపురం, మార్చి 7 ప్రభాతవార్త :** పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి మొదటినుండి జెఎసి కృషి చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఛైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి టి.సుభాకర్‌రావులు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నిల సమయంలో పెన్షనర్ల పెండింగ్ సమస్యలను గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనూకూలమైన పిఆర్‌సి అమలు చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపర్చడంతో ఆ పార్టీకే మద్దతు తెలిపామన్నారు. ప్రకటనలు ఇచ్చిన మరో పెన్షనర్ల సంఘం నాయకులు సమన్వయ కమిటీ పేరుతో నూతన ప్రభుత్వంలోని సిఎం, మంత్రులను కలుస్తూ డిఎ, పిఆర్ఎస్ ఇవ్వమని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎప్పుడూ సమస్యలను పట్టించుకోని నాయకులు ఇప్పుడు కొత్తం సంఘం పేరుతో వచ్చి సమస్యలు పరిష్కారిస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితితోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఆ దిశగా ప్రభుత్వంతో ప్రయత్నాలు ఆదినుండి చేస్తున్నామని పేర్కొన్నారు.

## హైద్రాబాద్‌లో బిజెపి విజయం ఖాయం



బిజెపి అభ్యర్థి మాధవిలతను సన్మానిస్తున్న నాయకులు

**సైదాబాద్, మార్చి 7 ప్రభాతవార్త:** హైదరాబాద్ పార్లమెంటు స్థానంలో బిజెపి విజయభేరి మోగించడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి కొంపెల్ల మాధవిలత అన్నారు. బిజెపి అధిష్టానంన మాధవిలతను పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో గురువారం ఆమె సైదాబాద్‌కు వచ్చి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీల నివాసాలకు వెళ్లారు. బిజెపి విజయానికి చేపట్టాల్సిన చర్యల గురించి వారితో చర్చించారు. అనంతరం మాధవిలత మాట్లాడుతూ మొదటిసారి హైద్రాబాద్‌లో కాషాయ జండా రెపరెపలాడనుందన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన బాలాపూర్ మహాదేవర్‌జీ ఆలయం



శివాలయం వద్ద ఏర్పాట్లు చేయిస్తున్న చైర్మన్ టేకుల శశిధర్‌రెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 7 ప్రభాతవార్త:** బాలాపూర్‌లోని అతి పురాతమైన శ్రీ రామలింగేశ్వర స్వామి మహాదేవరజీ ఆలయం మహాశివరాత్రి పర్వదినానికి ముస్తాబైంది. బాలాపూర్‌లో ఉన్న ఏకైక ఈ శివాలయంలో ప్రతి సంతత్సరం శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ నూతన కమిటీ ఛైర్మన్ టేకుల శశిధర్‌రెడ్డి, డైరెక్టర్లు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కళ్లెం శ్రీధర్‌రెడ్డి, పగుడాల ఉమేష్, ఇక్కె మాధవి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఇందులో భాగంగా విద్యుత్ దీపాలను అలంకరింపజేసి ఆలయ ఆవరణలో టెంట్‌ను ఏర్పాటు చేయించారు. శివరాత్రి సందర్భంగా శుక్రవారం ఉదయం 4 గంటల నుండే అభిషేకాలు ప్రారంభం అవుతాయని ఛైర్మన్ తెలిపారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ దర్శనం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మరుసటి రోజు శనివారం మధ్యాహ్నం ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యమ్రం ఉంటుందని అన్నారు. శివరాత్రి సందర్భంగా భక్తులు హాజరై అభిషేకాలు చేసి స్వామివారికి కృపకు పాత్రులు కావాలని ఛైర్మన్, డైరెక్టర్లు కోరారు.

## కార్మికులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు

**సరూర్‌నగర్, మార్చి 7 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లో బాలాపూర్ పట్టణప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కమీషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వయంగా వైద్య పరీక్షలు నిర్వహించుకొని కమీషనర్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కాగా ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ జి.వర్ష, డాక్టర్ అజిత్‌కుమార్, డాక్టర్ శ్రీదీప, డాక్టర్ శివతేజ, డాక్టర్ మాధవి, డాక్టర్ సొహైల్, స్టాఫ్ నర్సు కృష్ణవేణి తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ అంజన్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ సామిక్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ నర్సింహాలతో పాటు కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలోని శ్రీ మహంకాళి, రామ మందిరంలో లక్ష్మి గణపతి హోమం

**ఉప్పల్, మార్చి 7 ప్రభాతవార్త :** హబ్సిగూడలోని శ్రీ మహంకాళి, శ్రీ రామ మందిరంలో మహా శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం నుంచి ఈనెల 9వ తేది వరకు వివిధ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి ఛైర్మన్ గాయం శ్రీధర్‌రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి ఎల్.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ లక్షిమ గణపతి సహిత రుద్ర హోమం నిర్వహించారు. ఈనెల 8వ తేదిన మహాశివరాత్రి సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలంకారము, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, రుద్రాభిషేకం, స్వామి వారి కల్యాణం, లింగోద్భవకాల రుద్రాభిషేకము, అన్నపూజ తదితర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం నిర్వహించిన లక్ష్మి గణపతి రుద్రహోమంలో పలువురు ఆలయ కమిటి నేతలు, భక్తులు పాల్గొన్నారు.